దేశాభివృద్ధికి కాంగ్రెసే దిక్సూచి

- రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), డిసెంబర్28:ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా ఇప్పుడు ప్రజా పాలనలో రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి స్పష్టం చేశారు.భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ..దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులకు,నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీ రెడ్డి,సురేందర్ రెడ్డి (మీర్పేట్ పార్టీ ప్రెసిడెంట్), మాజీ కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి,శ్రీశైలం, వెంకటేష్ గౌడ్, జిల్లా నేతలు కృష్ణ, బర్రె రాజకుమార్, హనుమంత్ నాయక్ (బంజారా భారత్ రాష్ట్ర అధ్యక్షుడు),డాక్టర్ జగన్ నాయక్, భవనానాయక్, మహిళా విభాగం పద్మశ్రీ, అమృత, అరుణ, పద్మారెడ్డి, గంగమ్మ రెడ్డి ఇతర నేతలు శ్రీనివాస్, విజయ వర్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి సిద్దేశ్వర చారి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పేరు మార్పు..
గ్రామీణ పేదలకు అవమానం

- రాజకీయ ద్వేషంతోనే కుట్రలు

- రాష్ట్ర గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గం

- చెరువు కట్టపై కాంగ్రెస్ పార్టీ నేతలు నిరసన

- రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), డిసెంబర్28: గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక పథకం నుంచి గాంధీజీ పేరు తొలగించడం దేశంలోని కోట్లాది మంది కూలీలను అవమానించడమే అని రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అవివస్త్రఆ అవధాన అవేధన వ్యక్తం చేశారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఆదివారం మీర్పేట్‌లోని చెరువు కట్ట వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై చల్లా నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ ద్వేషంతోనే మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది అని మండిపడ్డారు.యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలు గ్రామాల నుంచి వలసలు ఆపాలనే సంకల్పంతో ఈ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు.నిధుల తగ్గింపు, బకాయిల పెండింగ్‌తో ఇప్పటికే పథకాన్ని బలహీనపరిచారని, ఇప్పుడు పేరు మార్చడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపిన వారిలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీ రెడ్డి,మీర్పేట్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కవిత బాల్ రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, బర్రె రాజకుమార్, మహిళా నేతలు పద్మశ్రీ, అమృత, అరుణ, పద్మారెడ్డి,గంగమ్మ రెడ్డి, బంజారా భారత్ ప్రతినిధులు హనుమంత్ నాయక్, డాక్టర్ జగన్ నాయక్, భవనానాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివా స్, సీనియర్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, పరశురాం, మురళి గౌడ్, సుభాష్ రెడ్డి, సైదులు, సుధాకర్, శ్యామ్, సోషల్ మీడియా ప్రతినిధి సిద్దేశ్వర చారి తదితరులు ఈ నిరసనలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పల్లెల ప్రగతికి సర్పంచులు నడుం బిగించాలి

- ప్రజా పాలనలో భాగస్వాములు కావాలి

- పారదర్శక పాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నూతన సర్పంచులకు ఘనంగా సన్మానం

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), డిసెంబర్28: గ్రామ స్వయంప్రతిపత్తికి పెద్దపీట వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నూతనంగా ఎన్నికైన సర్పంచులు రాజకీయాలకు అతీతంగా పల్లెల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. శంషాబాద్‌లోని కెఎల్సిస్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దారా సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రజలు అప్పగించిన బాధ్యతను సర్పంచులు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తోంది అని అన్నారు.మీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు,ఇంచార్జిలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి అని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలనను గ్రామగ్రామాన అమలు చేయడంలో సర్పంచులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన సర్పంచులను మంత్రి మరియు ఇతర నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ వేడుకలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి,వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణ రెడ్డి,ప్రకాష్ గౌడ్,మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,కాలే యాదయ్య, కార్పొరేషన్ చైర్మన్లు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మల్ రెడ్డి రాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి (గ్రంథాలయ కమిటీ), నేతలు బొంతు రామ్మోహన్ (చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్), కిచ్చన్న లక్ష్మారెడ్డి,భీమ్ భరత్, గౌరీ సతీష్ కుమార్, జల్పల్లి నరేందర్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.